తెలుగు డైలీ డిజిటల్

# సిరి

...People Voice | www.siridaily.com

ఆదివారం, ఫిబ్రవరి 2, 2025 | సంపుటి-1 సంచిక-52 పేజీలు - 10

The Largest Readers Local Digital






# ఆరేళ్లుగా ఎదురుచూపులే!

## తరలించారు.. రప్పించడం మరిచారు

- కనుమరుగైన సాయ్ అథ్లెటిక్ సెంటర్
- క్రీడాకారులను ఎంపిక చేసినా సెంటర్ ఏర్పాటులో నిర్లక్ష్యం
- ఆరేళ్ళ క్రితం పూర్తయిన సింథటిక్ ట్రాక్
- భవనం పునరుద్దరించినా ఫలితం శూన్యం
- క్రీడాకారులను తయారు చేసేదెలా ?
- నాలుగేళ్ళ తర్వాత సింథటిక ట్రాక్ పరిస్థితి ప్రశ్నార్థం ?
- ప్రభుత్వ నిధులు మట్టిపాలేనా ?



వివరాలు 2లో



రాష్ట్ర, జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో క్రీడా కారులను తీర్చిదిద్దాల్సిన క్రీడా శిక్షణా కేంద్రం (ఎస్‌టీసీ) క్రీడాకా రులు లేక వెలవెలబోతుంది.. ఒకప్పుడు బాక్సింగ్, అథ్లెటిక్ సెంటర్లను నడిపించి జాతీయ స్థాయికి క్రీడాకారులను తీర్చిదిద్దిన స్టేడియం క్రీడాకారులు ఎక్కడ? అని ప్రశ్నిస్తుంది...భారత క్రీడా సంస్థ ఆధ్వర్యంలో అథ్లెటిక్ సెంటర్‌ను నడిపించినా కొందరి స్వార్థ ప్రయోజనాలు.. పాలకుల నిర్లక్ష్యం వల్ల తరలిపోయింది.. సౌకర్యాలు లేవనే సాకుతో అథ్లెటిక్ సెంటర్‌ను తరలించిన అధికా రులు సౌకర్యాలు కల్పించినప్పటికీ ఆరేళ్ళుగా సెంటర్ ఏర్పాటు చేయడంలో అలసత్వం చూపుతున్నారు.. దీంతో క్రీడాకారులు లేక మెదక్ ఇందిరాగాంధీ అవుట్ డోర్ స్టేడియం గల్లీ ఆటలకు నిలయంగా మారిపోతుంది.. మెదక్ ఇందిరాగాంధీ స్టేడియంలో అథ్లెటిక్ సెంటర్‌ను వెంటనే ప్రారంభించాలని స్థానిక క్రీడాకా రులు కోరుతున్నారు.. తరలిపోయిన అథ్లెటిక్ సెంటర్‌పై సిరి అందిస్తున్న ప్రత్యేక కథనం..

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)





# కేసీఆర్ హయాంలోనే ఆలయాల అభివృద్ధి

### పుల్లూరు నరసింహాస్వామి గొప్ప మహిమాన్వితుడు

- పుల్లూరు బండ వేలాది భక్తుల దర్శనంతో పుణీతమయ్యింది
- సిద్దిపేట జిల్లాలో గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ. 70 కోట్లతో దేవాలయాలు అభివృద్ధి చేశాం
- పుల్లూరు నరసింహ క్షేత్రాన్ని సుమారు రూ.మూడున్నర కోట్లతో అభివృద్ధి చేశాం
- మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

4

## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు చేయాలి

- ఎన్నికల ప్రవర్తన నియమావళి పక్కాగా అమలు చేయాలి
- తుది ఓటర్ల జాబితా తయారు చేయాలి
- పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలి
- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి

6




## నిర్మలా సీతారామన్ పేరుకే తెలుగింటి కోడలు

- తెలంగాణకి రూపాయి దిక్కు లేదు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. బండి సంజయ్‌వి ఉత్తిమాటలే.
- కేంద్ర బడ్జెట్ పై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

6



## బీజేపీకి ఓటు వేసి గెలిపించండి

- అమలు కాని వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్
- ఏడాది కాలంలోనే ప్రజల చేసిందేమీ లేదు
- ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి

3





## విజయవంతంగా ముగిసిన పాదయాత్ర

- కేసీఆర్ మళ్ళీ సీఎం కావాలని పూజలు
- మీదపల్లి మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్

5

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం మేధపల్లి తాజా మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ చేపట్టిన పాదయాత్ర విజయవంతం గా ముగిసింది.. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోమవారం తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ని కలవడానికి ఝరాసంగం కేతకి సంగమేశ్వరుని ఆశీస్సులతో చేపట్టిన 140కిలోమీటర్ల పాదయాత్రను విజయ వంతం చెయ్యడానికి నాకు సహకరించిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు .

- ఝరాసంగం (సిరి న్యూస్)



# ఆరేళ్లుగా ఎదురుచూపులే!

## తరలించారు.. రప్పించడం మరిచారు

- కనుమరుగైన సాయ్ అథ్లెటిక్ సెంటర్
- క్రీడాకారులను ఎంపిక చేసినా సెంటర్ ఏర్పాటులో నిర్లక్ష్యం
- ఆరేళ్ళ క్రితం పూర్తయిన సింథటిక్ ట్రాక్
- భవనం పునరుద్ధరించినా ఫలితం శూన్యం
- క్రీడాకారులను తయారు చేసేదెలా ?
- నాలుగేళ్ళ తర్వాత సింథటిక్ ట్రాక్ పరిస్థితి ప్రశ్నార్థకం ?
- ప్రభుత్వ నిధులు మట్టిపాలేనా ?

మెదక్‌లో స్టేడియం భవనం పునరుద్ధరణతో పాటు సింథటిక్ ట్రాక్ పూర్తి చేసి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినా ఆరు సంవత్సరాలుగా క్రీడాకారుల కోసం ఎదురుచూపులే మిగిలాయి. కేంద్ర నిధులతో ట్రాక్ నిర్మాణం, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో సౌకర్యాల ఏర్పాటు చేసినప్పటికీ అథ్లెటిక్ సెంటర్‌ను ఏర్పాటు చేయడంలో సాయ్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. అయితే సాయ్ ఆధ్వర్యంలో సెలక్షన్ పెట్టగా వివిధ రాష్ట్రాల నుండి సుమారు 60 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో సుమారు 20 మందిని ఎంపిక చేశారు. అయితే ఎంపికైన క్రీడాకారులను మెదక్ సెంటర్‌కు పంపిస్తామని అప్పటి సాయ్ డిప్యూటీ డైరెక్టర్ శరత్ చంద్ర యాదవ్ హామీనిచ్చారు. కానీ ఆ హామీ ఇప్పటికీ నెరవేరలేదు. క్రీడాకారులను ఎంపిక చేసి మూడేళ్ళవుతున్నా...సింథటిక్ ట్రాక్ నిర్మించి ఆరేళ్ళవుతున్నా క్రీడాకారులను మాత్రం పంపించడం లేదు. అయితే మెదక్ జిల్లా యువజన, క్రీడోత్సవాల శాఖ ఆధ్వర్యంలో అసిస్టెంట్ డైరెక్టర్ నిషా విద్యార్థికి ఏడాది క్రితం లేఖ పంపారు. అయినా స్పందన రాలేదు.

ఆరేళ్ళుగా ఎదురు చూపులే



(ప్రత్యేక ప్రతినిధి - సిరిన్యూస్) మెదక్ జిల్లా కేంద్రంలో దశాబ్దాల క్రితం ఇందిరాగాంధీ అవుట్ డోర్ స్టేడియాన్ని నిర్మించారు. రాష్ట్రంలో ఉన్న పెద్ద స్టేడియాల జాబితాలో మెదక్ కూడా చేరింది. దీంతో అప్పటి ప్రభుత్వ కృషి వల్ల భారత క్రీడా సంస్థ ఆధ్వర్యంలో బాక్సింగ్, అథ్లెటిక్ అకాడమీ (సెంటర్లు)లను ప్రారంభించారు. ఇక్కడ బాక్సింగ్‌తో పాటు అథ్లెటిక్ క్రీడాకారులు శిక్షణ పొంది జాతీయ స్థాయిలో పతకాలు సాధించారు. ఈ స్టేడియంలో ఏకంగా రెండు గేమ్‌లను ఒక్కసారిగా నిర్వహించవచ్చు. 80 మంది క్రీడాకారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండొచ్చు. అప్పట్లో హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియం తర్వాత మెదక్ స్టేడియానికి ప్రాధాన్యత ఇచ్చారు. తదనంతరం జరిగిన పరిణామాల వల్ల ఈ బాక్సింగ్ సెంటర్‌ను ఇక్కడి నుండి తరలించి అథ్లెటిక్ సెంటర్‌ను ఉంచారు. 2018లో సాయ్ ఆధ్వర్యంలో 18 మంది అథ్లెటిక్స్ ఉండేవారు. అయితే ఇక్కడ సింథటిక్ ట్రాక్‌తో పాటు క్రీడాకారులు ఉండేందుకు సౌకర్యాల పునరుద్ధరణ లేకపోవడంతో సెంటర్‌ను గచ్చిబౌలికి తరలించారు. సెంటర్‌ను తరలించ వద్దని స్థానిక క్రీడాకారులు, జిల్లా క్రీడాశాఖ అధికారులు పలుమార్లు సాయ్ డిప్యూటీ డైరెక్టర్‌కు లేఖలు రాశారు. అయితే స్టేడియం, భవనం, ట్రాక్ పునరుద్ధరిస్తే తిరిగి సెంటర్‌ను రప్పిస్తామని చెప్పడంతో కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోని ఖేల్ ఇండియా ద్వారా మంజూరైన రూ.5.5 కోట్లు మంజూ రయ్యాయి. ఈ నిధులతో సింథటిక్ ట్రాక్‌ను 2019లో పూర్తి చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ.1.43 కోట్లు మంజూరు కావడంతో ట్రాక్ చుట్టూ ఫెన్సింగ్ కోసం రూ.18 లక్షలు, ట్రాక్ ఎక్విప్‌మెంట్ కోసం రూ.15 లక్షలు, ఫుట్‌బాల్ గ్రౌండ్, లైటింగ్, గ్యాలరీ (మెట్లు) ఏర్పాటుకు రూ.40 లక్షలు, భవనం పునరుద్ధణ పనులకు రూ.70 లక్షలు వెచ్చించి పూర్తి చేశారు.



## పదేళ్ల వరకే ట్రాక్ కాల పరిమితి

మెదక్ సాయ్ ఎస్‌టీసీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సింథటిక్ ట్రాక్ కాల పరిమితి పది సంవత్సరాల వరకు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. 2019లో ట్రాక్ నిర్మాణం పూర్తయి ఇప్పటికి ఆరేళ్ళు అవుతున్నా అథ్లెటిక్ ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయకపోవడంతో కోట్లాది రూపాయలతో నిర్మించిన ట్రాక్ పనికి రాకుండా పోతుందని క్రీడాకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ సెంటర్ ఏర్పాటు చేసి జాతీయ స్థాయిలో పతకాలే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో ఎదిగేలా క్రీడాకారులను తయారు చేయవచ్చని భావిస్తున్నారు. ప్రస్తుతం ఎస్‌టీసీలో ఒక్క ఉద్యోగి కూడా లేరు. గత సంవత్సరం వరకు ఇంచార్జిగా ప్రసాద్ అనే ఉద్యోగి ఉండగా అతను కూడా రావడం లేదని తెలిసింది. ఇప్పటికైనా మెదక్‌కు అథ్లెటిక్ సెంటర్‌ను ఏర్పాటు చేసి ఉత్తమమైన క్రీడాకారులను తయారు చేసి పునర్ వైభవాన్ని తీసుకురావాలని జిల్లా ప్రజలు, క్రీడాకారులు కోరుతున్నారు.



- అమలు కాని వాగ్ధానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్
- ఏడాది కాలంలోనే ప్రజల చేసిందేమీ లేదు
- గాడితప్పుతున్న పాలన
- హామీలు నెరవేర్చని బీఆర్ఎస్ ను ప్రజలు ఫాంహౌస్ కు పరిమితం చేశారు
- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి

# బీజేపీకి ఓటు వేసి గెలిపించండి



## ప్రజల విశ్వాసాన్ని కాంగ్రెస్ కోల్పోయింది



**సంగారెడ్డి ఫిబ్రవరి 2 (సిరి న్యూస్)** హామీలు నెరవేర్చని బీఆర్ఎస్ ను ప్రజలు ఫాంహౌస్ కు పరిమితం చేశారని... ఆచరణ సాధ్యం కాని వాగ్ధానాలను చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఏడాది కాలంలోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. రాష్ట్రంలో సీఎం, మంత్రుల తీరు ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా పాలన ఉందని విమర్శించారు. శనివారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వెనుక గల పార్క్, తార కళాశాల మైదానంలో వాకర్స్ ను కలిసి అంజిరెడ్డి ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వాకర్స్ ను మద్దతు కోరారు. వాకింగ్ కు వచ్చిన ఉద్యోగులు, యువకులు, రిటైర్డ్ ఉద్యోగులు, మహిళలను కలిసి ఆయన ఓటు అభ్యర్థించారు. పలువురు అంజిరెడ్డిని పలకరించి మద్దతు ప్రకటించారు. యువకులతో కలిసి కాసేపు షటిల్ ఆడారు. నిత్యం అందుబాటులోకి ఉండి ఉద్యోగులు, నిరుద్యోగులు, యువతకు అండగా ఉండి... శాసనమండలిలో వారి గొంతుకగా సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నిస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పోచారం రాములు, వెంకట నర్సింహా రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, మాణిక్ రావు, జిల్లా అధికార ప్రతినిధి రాజుగౌడ్, జిల్లా కార్యదర్శి నాగరాజు, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మీనా గౌడ్, బీజేవైఎం నాయకులు ప్రసాద్ యాదవ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.







## మార్కండేయ జయంతి ఉత్సవాలు

- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సదాశివపేట, ఫిబ్రవరి 1 (సిరి న్యూస్)** శనివారం నాడు మార్కండేయ జయంతి సందర్భంగా సదాశివపేటలోని పద్మశాలి మహిళలు భారీ ఎత్తున కలిశంబులు ఊరేగింపుగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ విచ్చేసి ఈశ్వర్ మార్కండేయనికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కండేయని చల్లని కృప అందరిపై ఉండాలని సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో సస్యశ్యామలంగా ఉండాలని కోరుకోవడం జరిగింద న్నారు. మందిరం ఆలయ కమిటీ అధ్యక్షులు చిలువరి రవి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మేకల జనార్దన్, చేనేత సహకార సంఘం అధ్యక్షులు చింత ఆనంద్, మేనేజర్ చిల్వరి వెంకటేశం, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, గౌరవ అధ్యక్షులు అంబటి విశ్వనాథం, పెద్దలు చీకుర్తి అంబయ్య, గోనే శంకర్, మునిపల్లి రమేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్, ఆలయ కార్యకర్తలు సంకోరి శివకుమార్, రుమాళ్ళ రాజు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చెయ్యి

- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి, ఫిబ్రవరి 1 ( సిరి న్యూస్ )** కేంద్ర బీజేపీ ప్రభుత్వం బడ్జెట్ లో తెలంగాణ ప్రభుత్వంపై పక్షపాతం చూపుతుంది.రాష్ట్రానికి బడ్జెట్ లో నిధులు కేటాయించకపోతే రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుంది... తెలంగాణ ఎంపీలు ఏం చేస్తున్నారు ... తెలంగాణ ప్రజలకు బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు సమాధానం చెప్పాలి.తెలంగాణ లోని ఒక్క ప్రాజెక్టులకు బడ్జెట్ లో కేటాయింపులు లేవు .పబ్లిక్ సెక్టార్ స్థానంలో ఉపాధి కల్పన కోసం చిన్న తరహా, మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వాలి.ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమానికి కేంద్ర బడ్జెట్ లో ప్రాధాన్యం ఇవ్వలేదు.విద్యా, ఉపాధి అవకాశాలతోనే పేదరికాన్ని రూపు మాపవచ్చు.... కానీ వాటికి బడ్జెట్ లో ప్రాధాన్యం లేదు.





# కేసీఆర్ హయాంలోనే ఆలయాల అభివృద్ధి

### పుల్లూరు నరసింహాస్వామి గొప్ప మహిమాన్వాహితం

- పుల్లూరు బండ వేలాది భక్తుల దర్శనంతో పుణీతమయ్యింది
- సిద్దిపేట జిల్లాలో గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ.70 కోట్లతో దేవాలయాలు అభివృద్ధి చేశాం
- పుల్లూరు నరసింహ క్షేత్రాన్ని సుమారు రూ.మూడున్నర కోట్లతో పలు అభివృద్ధి చేశాం
- మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్ధిపేట, ఫిబ్రవరి 1 సిరిన్యూస్ ప్రతినిధి** పుల్లూరు బండ స్వయంభు లక్ష్మీనరసింహస్వామి గొప్ప మహిమాన్వాహితం అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. శనివారం మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో జరుగుతున్న బండ జాతర చివరి రోజు ఉత్సవాల్లో ఆయన పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సుదర్శన నరసింహ మహా పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ పుల్లూరు బండ జాతర ఘనంగా జరిగిందన్నారు. పుల్లూరు బండ వేలాది భక్తుల దర్శనంతో పుణితమయిందని అన్నారు. స్వయంభూ లక్ష్మీనరసింహస్వామి పుల్లూరు బండపై స్వయంగా వెళ్ళాడని తెలిపారు. సిద్దిపేట జిల్లాలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో దాదాపు 70 కోట్లతో ఆలయ అభివృద్ధి చేసుకున్నామన్నారు. శతాబ్దాల కాలంనాటి ఆలయాలకు దశాబ్ద కాలంలోనే పూర్వ వైభవాన్ని తెచ్చామన్నారు. గత ప్రభుత్వంలో సిద్దిపేట నియోజకవర్గంలో 15 దేవాలయాలకు నిధులు మంజూరు చేసుకుని, ప్రోస్టింగ్ లు ఇచ్చామన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని, మంజూరైన వాటి పనులు ప్రారంభించడం లేదన్నారు. బండపైకి వాహనాలు వెళ్లడం కోసం 30 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మింప చేశారు. అదేవిధంగా 35 లక్షల టిటిడి నిధులతో దేవాలయాన్ని పునరుద్ధరింపజేశామన్నారు. అదేవిధంగా 10 లక్షలు రూపాయలతో దేవాలయం చుట్టూ షెడ్ నిర్మింప చేశామన్నారు. బండపైకి సిసి రోడ్ల గుండా సుమారు పది లక్షల రూపాయలతో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశామన్నారు. పుల్లూరు గ్రామ స్టేజీ వద్ద సుమారు 15 లక్షలతో దేవాలయ స్వాగతతోరణం కమాన్ ఏర్పాటు చేశామన్నారు. మరో 50 లక్షలు మంజూరు అయ్యాయని ఆ నిధులతో దేవాలయం కు వచ్చే భక్తుల సౌకర్యార్థం ధర్మశాలలు నిర్మింప చేస్తామన్నారు. అదేవిధంగా మరో కొన్ని ధర్మ సత్రాలకు టీటీడీకి ప్రతిపాదనలు పంపామన్నారు. భవిష్యత్తులో మరిన్ని నిధులు కేటాయించి దేవాలయాన్ని మరింత గొప్పగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. పుల్లూరు బండ క్షేత్రాన్ని పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా తీర్చి దిద్దుతామన్నారు. పుల్లూరు గ్రామం నుండి బండ కింద నుండే రింగ్ రోడ్డు పోతుందని తెలిపారు. కాళేశ్వరం జలాలతో స్వామి పాదాలు కడుగుతా అని చెప్పాను, స్వామి దయతో కాళేశ్వరం ప్రాజెక్టుతో పుల్లూరు బండ కింద నుండి స్వామి పాదాల చెంత నుండే రంగనాయక సాగర్ ద్వారా గోదావరి జలాలు పరవాళ్ళు తొక్కుతున్నాయి. కాలంతో పని లేకుండా ఎల్లకాలం నీళ్లు వస్తనే ఉంటాయి అన్నారు. ఈ కాలంలో నీళ్లు ఎప్పుడైనా చూసామా, గత నాలుగు ఏండ్ల నుండి పుల్లూరు బండ కింద స్వామి పాదాల చెంతకు గోదావరి జలాలు తెచ్చాము. ప్రభుత్వం ఉన్నప్పుడు అయినా ప్రభుత్వం లేనప్పుడు అయినా ఈ ఆలయాన్ని అభివృద్ధి చేసింది, చేసేది మన బిఆర్ఎస్ పార్టీ నే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పుల్లూరి కనకయ్య గౌడ్, వంశపారంపర్య అర్చకులు రంగాచార్యులు, రామకృష్ణ, శ్రీనివాసచార్యులు, కృష్ణమాచార్యులు, నరసింహచార్యులు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చింతకుంట మల్లేశం, మాజీ ఎంపిటిసి కుంచం లతా వెంకట్, గ్రామ నాయకులు ఒగు మురళి, ఒగ్గు పవన్ కుమార్, నక్క రాజేందర్, రమేష్, పడాల దేవేందర్, అనిల్, కొమ్ము రాజు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన పుల్లూరు బండ జాతర

- చివరి రోజు సంప్రదాయ బద్ధంగా చక్ర స్నానం

**సిద్దిపేట, ఫిబ్రవరి 1 సిరి ప్రతినిధి** స్వయంభూ లక్ష్మీ నరసింహస్వామి క్షేత్రం పుల్లూరు బండ పై ఐదు రోజుల పాటు వైభవంగా జరిగిన జాతర, చివరి రోజైన శనివారం దేవాలయ వంశపారంపర్య అర్చకులు సంప్రదాయ బద్ధంగా నిర్వహించిన చక్ర స్నానం కార్యక్రమంతో ముగిసింది. చివరి రోజు సుదర్శన నారసింహ హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం సుదర్శన చక్ర పెరుమాళ్ ఉత్సవమూర్తిని, యాగ జలాన్ని తీసుకు వెళ్లి బండపై ఉన్న పవిత్ర పాలగుండం, లక్ష్మీ నరసింహస్వామి గుండాల్లో జలానికి శుద్ధి పూజలు నిర్వహించారు. అనంతరం హోమ జలాన్ని గుండం జలాల్లో కలిపిన అనంతరం సుదర్శన చక్ర పెరుమాళ్ ఉత్సవ మూర్తికి గుండం లో స్నానం చేయించారు. అనంతరం చక్ర పెరుమాళ్ ఉత్సవ మూర్తిని తిరిగి దేవాలయం లోని స్వయంభూ లక్ష్మీ నరసింహస్వామి కోవెల లో ఉంచారు. దీంతో 5 రోజుల పాటు జరిగిన పుల్లూరు స్వయంభూ లక్ష్మీ నరసింహస్వామి స్వామి బండ జాతర ఘనంగా ముగిసింది. దేవాలయ కమిటీ చైర్మన్ కనకయ్య గౌడ్, వంశ పారంపర్య అర్చకులు కలకుంట్ల రంగాచార్యులు కుటుంబ సమేతంగా కార్యక్రమాలను నిర్వహించారు.





## బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

- పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన కీలక నేతలు
- సందిగ్ధంలో బిఆర్ఎస్ పార్టీ

**రామయంపేట ఫిబ్రవరి 1 (సిరి న్యూస్)** బి ఆర్ ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. రామయంపేట మాజీ జెడ్పిటిసి, ఏఎంసి మాజీ చైర్మన్ కీలక నేత సరాప్ యాదగిరి, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ గజవాడ నాగరాజు, చింతల యాదగిరి పార్టీకి రాజీనా చేస్తున్నట్లు ప్రకటించడం జరిగింది. అలాగే తొందర్లోనే కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశాలు ఉన్నాయి. పట్టణంలో కీలక నేతలుగా పేరుపొందిన ఈ ముగ్గురు పార్టీ మారితే పట్టణంలో బి.ఆర్.ఎస్ మనుగడ ప్రశ్నార్థకమే. ఈ నేతల రాజీనామా పట్ల అధిష్టానం ఏ విధంగా స్పందిస్తుందో అని కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు.

## నా వార్డ్ ప్రజలే నాకు శ్రీరామరక్ష

### బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ భవాని నాగరత్నం గౌడ్

అందోల్, ఫిబ్రవరి 1 సిరి న్యూస్

అందోల్-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు మాజీ కౌన్సిలర్ రాచకొండ భవాని నాగరత్నం గౌడ్ కౌన్సిలర్ గా 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 8వ వార్డు పరిధిలోని బీసీ కాలనీ యువకులు సన్మానించారు. కౌన్సిలర్ భవాని నాగరత్నం గౌడ్ మాట్లాడుతూ 10 సంవత్సరాల కాలంలో మన వార్డులో కోటి 50 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులను చేసుకున్నామని తెలిపారు. నేను కౌన్సిలర్ గా గెలిచిన రోజున మన వార్డులో ఒక్క సీసీ రోడ్డు కూడా లేదు అని, నీళ్ల సమస్య ఉంది అని, కానీ ఈరోజు ప్రతి వీధిలో సిసి రోడ్లు, మురికి కాలువలు, కరెంటు స్తంభాలు,ఐమాక్స్ లైట్లు, ఏర్పరుచుకున్నామని, తెలిపారు. అలాగే నీటి సమస్యను వందశాతం తీర్చుకున్నామన్నారు. నాకు రెండుసార్లు కౌన్సిలర్ గా అవకాశం ఇచ్చిన నా యొక్క వార్డు ప్రజలకు, మాజీ ఎమ్మెల్యేలు బాబు మోహన్ , చంటి క్రాంతి కిరణ్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పట్లోళ్ల జైపాల్ రెడ్డి , మఠం బిక్షపతి, మరియు పార్టీ పెద్దలకు ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు.





## విజయవంతంగా ముగిసిన పాదయాత్ర



- కేసీఆర్ మళ్ళీ సీఎం కావాలని పూజలు
- మీదపల్లి మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్

**ఝరాసంగం ఫిబ్రవరి 1(సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం మేధపల్లి తాజా మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ చేపట్టిన పాదయాత్ర విజయవంతంగా ముగిసింది ఈ సందర్భంగా మాట్లాడుతూ సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ని కలవడానికి ఝరాసంగం కేతకి సంగమేశ్వరుని ఆశీస్సులతో చేపట్టిన 140కిలోమీటర్ల పాదయాత్ర ను విజయ వంతం చెయ్యడానికి నాకు సహకరించిన స్థానిక శాసనసభ్యులు మాణిక్ రావు,ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎం ఎస్ చైర్మన్ శివకుమార్, ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం లకు ధన్యవాదాలు తెలిపారు . కెసిఆర్ అభిమానుల బృందం తో చేపట్టిన పాదయాత్ర ప్రశాంతంగా ముగిసింది అని అందుకు సహకరించిన ఝరాసంగం జహీరాబాద్ నియోజకవర్గ బి ఆర్ యస్ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదలు తెలియజేశారు పరమేశ్వర్ పాటిల్ మాట్లాడుతూ మాకు పాదయాత్రలో ఎక్కడ లోటు రానీయకుండా సహకరించి కేసీఆర్ తో మాట్లాడటానికి ఒక గొప్ప అవకాశం లభించింది అని వచ్చే స్థానిక ఎన్నికల్లో కచ్చితంగా బి ఆర్ ఎస్ పార్టీ విజయాలు సొంతం చేసుకుంటుంది అని పార్టీ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్క నాయకులు కార్యకర్తలు కృషి చేస్తున్నారని బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, స్థానిక ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ కార్యాచరణ, ప్రణాళిక లపై అనేక సూచనలు చేసారని దాని పరంగా ప్రతి ఒక్కరం ముందుకు వెళ్తామని అన్నారు.

## తెల్లాపూర్‌లో రూ. 60 కోట్లతో సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్

- ఎంపీ రఘునందన్ రావు కృషితో తీరనున్న సమస్య
- వివరాలు వెల్లడించిన బీజేపీ నాయకులు

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 1 (సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్‌లో రూ. 60 కోట్ల నిధులతో ఎస్టీపీ ప్లాంట్ ఏర్పాటు కాబోతున్నట్లు బీజేపీ మున్సిపల్ ప్రెసిడెంట్ రాంబాబు, మాజీ కౌన్సిలర్ శంషాబాద్ రాజు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు మల్లేపల్లి రాజేందర్ రెడ్డిలు తెలిపారు. సీవరేట్ ట్రీట్మెంట్ ప్లాంటును మంజూరు చేస్తూ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో శనివారం వారు తెల్లాపూర్‌లో మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెల్లాపూర్ ప్రాంతంలో మురుగు నీటి వ్యవస్థ లేక స్థానిక ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎంపీ రఘునందన్ రావు ప్రత్యేక చొరవ తీసుకొని 6 నెలలుగా ఉన్నతాధికారులతో మాట్లాడారని, ఎంపీ చేసిన కృషి ఫలితంగానే తెల్లాపూర్‌కు ఎస్టీపీ ప్లాంట్ మంజూరయ్యిందని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచార సమయంలో తెల్లాపూర్ నైబర్ హుడ్ అసోసియేషన్ ఎస్టీపీ సమస్యను రఘునందన్ దృష్టికి తీసుకెళ్లారని, ఎంపీగా గెలిచిన వెంటనే తెల్లాపూర్‌కు సీవరేజ్ ప్లాంట్‌ను మంజూరు చేయించారని తెలిపారు. దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యను తీర్చిన రాష్ట్ర ప్రభుత్వానికి, ఎంపీ రఘునందన్ రావుకి తెల్లాపూర్ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా తెల్లాపూర్ ప్రాంతంలో పారిశుద్ధ్య సమస్యలు తీరి సమగ్రాభివృద్ధికి, పర్యావరణ పరిరక్షణకు సహాయపడనుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ప్రవీణ్ యాదవ్, మున్సిపాలిటీ నాయకులు ప్రసన్న, క్రిష్ణ యాదవ్, రాజిరెడ్డి, హృషికేశ్, మాణిక్ రెడ్డి, కోటె రవి తదితరులు పాల్గొన్నారు.



# నిర్మలా సీతారామన్ పేరుకే తెలుగింటి కోడలు

- తెలంగాణ కి రూపాయి దిక్కు లేదు..
- తెలంగాణ ప్రజలు కోరుకున్నట్టు బడ్జెట్ లో నిధులు లేకపోవడం నిరాశకు గురించేసింది
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. బండి సంజయ్ చెప్పవన్నీ దొంగమాటలే..
- మోడీ జపం చేస్తూ పబ్బం గడుపుతున్నారు..
- కేంద్ర బడ్జెట్ పై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

## తెలంగాణ ప్రజలకు మీరు ఏం సమాధానం చెబుతారు



**సంగారెడ్డి, ఫిబ్రవరి 1 సిరి న్యూస్** కేంద్ర ప్రభుత్వం పెట్టిన 50 లక్షల కోట్ల బడ్జెట్ పెట్టారని...కానీ తెలంగాణ రాష్ట్రానికి, ప్రజలకు ఎలాంటి కేటాయింపులు లేవని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గా రెడ్డి అన్నారు.శని వారం గాంధీ భవన్ లో మీడియా చిట్ చాట్ లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు కోరుకున్నట్టు బడ్జెట్ లో కేటాయింపులు లేకపోవడం నిరాశకు గురిచేసిందన్నారు. తెలంగాణ నుంచి ప్రజలు కట్టే పన్నులు ఏడాదికి లక్ష కోట్లు అని తెలిపారు. తెలుగు రాష్ట్రాల ఆడ బిడ్డలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించకపోవడంతో ఒక ప్రశ్నగా మిగిలిపోయారన్నారు. నిర్మలా సీతారామన్ పేరుకే తెలుగు ఆడపడుచు అని.. తెలంగాణకు ప్రత్యేక నిధి కేటాయించకోవడం ఆమె రాజకీయ బలహీనురాలిగా భావిస్తున్నామన్నారు. అందుకే తెలంగాణకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించలేకపోయారనన్నారు .. తెలంగాణ ప్రజలు 8 మంది ఎంపీలను గెలిపించారని.. దీంట్లో ఇద్దరు కేంద్ర మంత్రులు అయ్యారని, కానీ కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు సీఎం రేవంత్ రెడ్డి పై విమర్శలు చేయడం తప్ప రాష్ట్రానికి ఏం ఉపయోగం లేదన్నారు. బడ్జెట్ పై కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఏమి సమాధానం చెబుతారని జగ్గారెడ్డి ప్రశ్నించారు.ఇది దేశ బడ్జెట్ లా లేదని.. బీహార్ ఎన్నికల బడ్జెట్ గా కనపడుతోందని జగ్గారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ లో ఉండి పెద్ద పెద్ద మాటలు చెబుతారని, కానీ ప్రధాని మోదీ దగ్గర కుక్క తోక ఊపినట్టు కూర్చుంటారని ఏద్దేవా చేశారు. తెలంగాణ ప్రజల దృష్టిలో కిషన్ రెడ్డి, బండి సంజయ్ బలహీనలుగా మిగిలిపోవడం ఖాయమన్నారు. తెలంగాణకు ఐటీఐఆర్ ఇవ్వాలని డిమాండ్ ఉందని, దీనిపై కేంద్రాన్ని ఎందుకు ఒప్పించలేకపోయారని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి పలుమార్లు కేంద్ర పెద్దలను కలిసి తెలంగాణ కు నిధులు ఇవ్వాలని కోరారు. కానీ సీఎం రేవంత్ ప్రయత్నాలు నిరాశ పరిచేలా ఈ బడ్జెట్ ఉందన్నారు. రాష్ట్రము లో విర్ర వీగడం కాదు దమ్మంటే మోదీ ని ఒప్పించి రాష్ట్రానికి నిధులు తీసుకోని రావాలని బండి సంజయ్ కు జగ్గారెడ్డి సవాలు విసిరారు.యూపీఏ ప్రభుత్వంలో హైదరాబాద్ కి ఐఐటి,మెట్రో,ఔటర్ రింగ్ రోడ్డు,బాసర లో ఐఐఐటీ,ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లు సోనియా గాంధీ,రాహుల్ గాంధీ, మన్మోహన్ సింగ్ ల నాయకత్వం లో తెచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ ది అని మరి బీజేపీ నేతలు రాష్ట్రానికి ఏం తెచ్చారో చెప్పాలని జగ్గారెడ్డి డిమాండ్ చేశారు.ఇది దేశ బడ్జెట్ లా లేదు కేవలం బీహార్ ఎన్నికల బడ్జెట్ ల ఉందని అన్నారు. రొటీన్ గా వచ్చే నిధులు గొప్పకాదని, అవి రాష్ట్రాల వాటా ప్రకారం వస్తాయని, ఇద్దరు కేంద్ర మంత్రులు తెలంగాణ కు ప్రత్యేకంగా ఏం తెచ్చారో చెప్పాలని జగ్గారెడ్డి ప్రశ్నించారు.

---

# ఎస్జిటీయూ డైరీ ఆవిష్కరణ

- ఆవిష్కరించిన దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**హత్నూర, ఫిబ్రవరి 1 ( సిరి న్యూస్ )** సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం డైరీని శనివారం రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు చేత మినిస్టర్ క్వార్టర్స్ లో ఆవిష్కరించడం జరిగింది. మంత్రివర్యులకు ఎస్జిటియు రాష్ట్ర శాఖ పక్షాన ప్రాథమిక ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించడం జరిగింది. ఎస్జీటీ లకు టీచర్ ఎమ్మెల్సీ ఓటు హక్కు కొరకై అసెంబ్లీ లో తీర్మానం చేయాలని, ఇటీవల సంగారెడ్డి జిల్లాలో చిన్న చిన్న కారణాలతో ముగ్గురిని ఎస్జీటీ ఉపాధ్యాయులను సస్పెండ్ చేసిన విషయాన్ని విన్నవించగా మంత్రి స్పందిస్తూ ఈ విషయంపై అధికారులతో మాట్లాడతా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కరివేద మహిపాల్ రెడ్డి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం, రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ,ఎస్ జి టి యు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి సంకినేని మధుసూదన్ రావు గారు మరియు రాష్ట్ర నాయకులు పద్మారెడ్డి గారు వివిధ జిల్లాల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఆకుల ప్రభాకర్, నిమ్మల కిష్టయ్య, జింక అశోక్ , గణేష్ , లాలయ్య, సంగారెడ్డి ,మెదక్ జిల్లా మహిళా అధ్యక్షులు అరికెల నలిని , స్వర్ణలత , మంజీర ,స్వర్ణ పాల్గొన్నారు



---

# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు చేయాలి

- ఎన్నికల ప్రవర్తన నియమావళి పక్కాగా అమలు చేయాలి
- తుది ఓటర్ల జాబితా తయారు చేయాలి
- పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలి
- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి




**మెదక్, సిరి న్యూస్ :** శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, గోడరాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు.శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్ ని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్ నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించ వచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ ఆర్డిఓలు సధానందం, చంద్రకళ, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# బస్టాపుల్లో ఆగని బస్సులు

- ప్రయాణికులకు గోసలు.. వృధాగా బస్టాండ్లు
- పాలకుల నిర్లక్ష్యం ప్రయాణికులకు శాపం




**గుమ్మడిదల, సిరి న్యూస్ :** ప్రయాణికుల కోసం లక్షల వెచ్చించి నిర్మాణం చేపట్టిన బస్టాండ్లు ఎందుకు పనికిరాకుండా పోతున్నాయి. మండల కేంద్రమైన గుమ్మడిదల మరియు నూతన మున్సిపాలిటీ అయిన గుమ్మడిదలలో బస్టాండ్ ప్రయాణికులకు వినియోగంలో లేకుండా పోయింది. రోడ్డు పక్కన బస్సును ఆపి ప్రయాణికులను దించడం కానీ ఎక్కించుకోవడం గాని జరుగుతుంది. అధికారుల నిర్లక్ష్యమా లేదా పాలకుల పట్టించుకోక పోవడం బస్టాండ్ ముందు బస్సులు నిలపకుండా ఆటోలు నిండిపోవడంతో బస్సులకు ఇబ్బందికరంగా మారింది. ప్రయాణికులు బస్టాండ్లో కూర్చోవడానికి వీలున్నది అయినప్పటికీ బస్టాండ్ ముందు పూర్తిగా ఆటోలు నిలపడం మూలాన బస్టాండ్ లో ఎవరు కూర్చోలేకపోతున్నారు బస్సు వచ్చేది వారికి కనిపించలేని పరిస్థితి ఎదురైంది.

## పోలీస్ శాఖ అధికారులు పట్టించుకునే...

బస్టాండ్ పరిసర ప్రాంతంలో ప్రైవేట్ వాహనాలు ఆటోలు వారి ఇష్టాను రీతిలో ఆపడం మూలాన తరచు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. ఈ విషయంలో పలుసార్లు దినపత్రికలలో కూడా వచ్చాయి అయినా ఏ స్థాయి అధికారులు కూడా పట్టించుకోవడం లేదు. బస్టాండ్ ముందు ఉదయం సాయంత్రం సమయంలో పారిశ్రామిక వాడ ప్రాంతం కావున ప్రయాణికుల రద్దీ అధికంగా ఉంటుంది ఆ సమయంలో వచ్చిన బస్సులు నిలపడానికి వీలు లేకుండా ప్రైవేట్ వాహనాలు ఆటోలు ఇష్టాను రీతిలో నిలపడం జరుగుతుంది ఈ విషయంలో మున్సిపల్ శాఖ అధికారులు గానీ పోలీస్ శాఖ అధికారులు తగు చర్యలు తీసుకొని సమస్యలను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.







## నిరుపయోగంగా నేషనల్ హైవే బస్టాండ్లలు

నేషనల్ హైవే అథారిటీ వారు హైవేల పక్కన ప్రతి గ్రామంలో బస్టాండ్లను నిర్మాణం చేపట్టారు కానీ ఎవరికి ఉపయోగకరంగా లేకుండా పోయినాయి జనాలున్న చోట బస్టాండ్లను ఏర్పాటు చేయడం మరిచి వారికి నచ్చిన స్థలంలో ఏర్పాటు చేశారు కానీ ఎక్కడ కూడా ఆ బస్టాండ్ ల వద్ద బస్సులను నిలపడం లేదు ఎందుకు పనికి రాకుండా పోయినాయి.

# అనారోగ్యంపై ఆన్‌లైన్ మోసం

- సీజీఎమ్ పేరిట నకిలీ వస్తువుల అమ్మకాలు
- మధుమేహ వ్యాధిగ్రస్తులే టార్గెట్

**మెదక్ ప్రతినిధి, ఫిబ్రవరి 01, (సిరి న్యూస్)** ప్రజల అనారోగ్యమే టార్గెట్గా చేసుకొని కొన్ని ఆన్‌లైన్ సంస్థలు మోసాలకు పాల్పడుతున్నాయి. ముఖ్యంగా మధుమేహం వ్యాధిగ్రస్తులను టార్గెట్ చేసి, వారికి ఆరు నెలల్లో రోగం పూర్తిగా నయం చేస్తామని సోషల్ మీడియాలో ప్రచారాలు చేస్తున్నారు. అబద్ధపు ప్రచారాలతో నమ్మబలికి వారి నుండి దాదాపు ఇరవై వేల వరకు ముందుగా వసూలు చేసి వారికి సీజీఎమ్ మానిటర్లను పంపుతామని ఎర వేసి వారి నమ్మకాన్ని సొమ్ము చేసుకొని మోసాలకు పాల్పడుతున్నారని చాలా మంది బాధితులు వాపోతున్నారు. ఇలాంటి మోసపూరిత ఆన్లైన్ మోసగాళ్ళను నమ్మి మోసపోవద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఎప్పటికప్పుడు రోగుల ఆశ మోసగాళ్ల ఆగడాలకు ఆపలేకపోతుంది. ఇటీవల మెదక్ పట్టణానికి చెందిన ఒక వ్యక్తి వద్ద నుండి ఆఫర్ పేరిట దాదాపు 20వేలు కట్టించుకొని డూప్లికేట్ సీజీఎమ్, మానిటర్ పంపి మోసం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఇంకా చాలా మంది బాధితులు వీళ్ళ మోసాలకు బలయ్యారు. ఈ విషయమై బాధితులు పోలీసులకు, వినియోగ దారుల ఫోరమ్ లో ఫిర్యాదు చేస్తామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




# చీడపురుగుల పై రైతులకు శాస్త్రవేత్తల అవగాహన

**హత్నూర, ఫిబ్రవరి 1 సిరి న్యూస్:** మండలంలోని పన్యాల గ్రామములో శుక్రవారం నాడు ఏరువాక కేంద్రం సంగుపేట్, వ్యవసాయ పరిశోధన స్థానం తోర్నాల శాస్త్రవేత్త ఆధ్వర్యంలో వరి, ఉల్లిగడ్డ,టమాటా , మిరప పంటల పై రోగనిర్ధారణ క్షేత్ర సందర్శన నిర్వహించడం జరిగింది.ప్రధానంగా వరిలో చీడ పీడల ,తెగుళ్ళ యాజమాన్య పద్ధతులు రైతులకు వివరించడం జరిగింది. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మాట్లాడుతూ వరి పంటలో అక్కడక్కడ కాండం తొలుచు పురుగు గాయ లక్షణాలు గమనించడం జరిగింది. నివారణకు ఎకరాకు కార్బోఫ్యూరాన్ 3G గుళికలు 10 కిలోలు ఇసుకలో కలిపి సమానంగా చల్లాలి అని తెలిపారు . ఉల్లిగడ్డ పంటలో తామర పురుగు నివారణకు ఫిప్రోనిల్ 2.మి.లీ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి అని తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా టమాట పంటలో ఎక్కువగా ఆశించే పాము పొడ తెగుళ్ళ నివారణకు థయోమిథాక్సమ్ 0.3 మి.లీ లీటర్ నీటికి కలిపిసాయంత్రం వేళలో



పిచికారి చేయాలి అని అన్నారు.ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల దృష్ట్యా మిరప పంటలో పైముడత ,కిందిముడత ఎక్కువగా ఆశించడం జరిగింది కావున రైతులు పురుగు ఉధృతిని బట్టి డైఫేన్తూరాన్ 1.25 మీ. లీ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం - సంగుపేట్ శాస్త్రవేత్తలు రాహుల్ విశ్వకర్మ (కోఆర్డినేటర్) , సరిత శాస్త్రవేత్త ఉద్యానవన శాస్త్రం , వ్యవసాయ పరిశోధన స్థానం తోర్నాల శాస్త్రవేత్త T.శ్రీజయ మృత్తికా శాస్త్రం, వ్యవసాయ విస్తరణ అధికారి రమేష్ పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదవాలి

**పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 1 (సిరి న్యూస్):** విద్యార్థులు కష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్తు ఉంటుందని ఎంఈఓ వెంకటేశం అన్నారు. శనివారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ఎస్సెస్సీ విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పర్యవేక్షించిన అనంతరం వారికి అల్పాహారంను అందించారు. పరీక్షలంటే భయాందోళనలు చెందవద్దని, లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిద్దిరాములు, ఎమ్మార్సీ సిబ్బంది సంపత్ రెడ్డి , తదితరులున్నారు.



# మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు

- చిన్నారి విద్యార్థులకు అక్షరాభ్యాసం

గుమ్మడిదల, ఫిబ్రవరి 1 సిరి న్యూస్ : గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ పురోహితులు శంకర్ శర్మ చిన్నారులతో సరస్వతి పూజను చేయించారు. విద్యా దేవత సరస్వతి అమ్మవారిని విద్యార్థులు భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించి, విద్యార్థులకు జ్ఞానానికి ప్రాముఖ్యత వివరించారు. ఈ సందర్భంగా ఆర్.ఎస్.ఎస్ కార్యవాహ శ్రీకాంత్ ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులకు మార్గదర్శక సందేశాన్ని అందించారు. విద్య ప్రాధాన్యతను వివరించడంతో పాటు, విద్యార్థులు పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మైత్రి ఫౌండేషన్ చైర్మన్ చెన్నంశెట్టి ఉదయ్ కుమార్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రాజు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, తల్లిదండ్రులు, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొని వేడుకలను మరింత వైభవంగా నిర్వహించారు.





# ఘనంగా సామూహిక కుంకుమార్చనలు

పెద్ద శంకరంపేట, ఫిబ్రవరి 1 (సిరి న్యూస్): మార్కండేయ జయంతి సందర్భంగా పెద్ద శంకరంపేట లోని మార్కండేయ మందిరంలో మహిళలు సహస్ర సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. పూజారి రాయల వారి మహేష్ శర్మ, వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణల మధ్య మహిళలు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు గుజ్జరి కనకరాజు ఆధ్వర్యంలో భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం బాధ్యులు గుజ్జరి అనిల్ కుమార్, మెదక్ జిల్లా చేనేత ఐక్యవేదిక అధ్యక్షులు మహంకాళి కృష్ణమూర్తి, వడిచెర్ల మల్లేశం, చందుపట్ల లింగం, పడాల సుధీర్, గుజ్జరి నారాయణ, జంగం రాములు, అధిక సంఖ్యలో పద్మశాలి సంఘం బాధ్యులు, మహిళలు, యువకులు, పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు అందరి సహకారం ఉండాలి



హత్నూర, ఫిబ్రవరి 1 సిరి న్యూస్: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందరి సహకారం ఉండాలని ఉపాధ్యాయులు నరేంద్ర పేర్కొన్నారు. శనివారం హత్నూర మండలంలోని కాసాల గ్రామ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్ షులకు రూపాయలు ఐదువేల నగదును గ్రామానికి చెందిన యువ నాయకుడు సాకలి సుభాష్ ఆర్థిక సహాయాన్ని అందజేయడం అందజేసినట్లుగా వారు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాల స్థాయి తగ్గట్టుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇతర ఇతర వసతులు కల్పించాలనే ఆలోచన ప్రతి యువతకు ఉండాలన్నారు. స్పోర్ట్స్ షూల కోసం నగదు ఆర్థిక సాయం అందజేసిన సాకలి సుభాష్ ను గ్రామస్తులు అభినందించారు. పాఠశాల విద్యార్థులకు చేసే సహాయం చిన్నదైన అత్యంత సంతృప్తి కలగజేస్తుందని,గ్రామంలోని యువ నాయకులు పాఠశాల అభివృద్ధి కృషికి మరింత సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి

- మండల అధ్యక్షులు బాధ్యానాయక్

చేగుంట, ఫిబ్రవరి 1 సిరి న్యూస్: శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ని సెలవుదినం గా ప్రకటించాలని మండల అధ్యక్షుడు బద్య నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, శనివారం శ్రీ సేవాలాల్ మహారాజ్ గుడి వద్ద మండల ఉత్సవ కమిటీ సభ్యులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా బద్యనాయక్ మాట్లాడుతూ భారతదేశంలోని దాదాపు 18 కోట్ల జనాభా కలిగిన గిరిజనులకు ఒక ప్రత్యేక సెలవు దినం ఉండాలనే ఉద్దేశంతో శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ జయంతి ని సెలవుదినం గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వమే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించి,గిరిజన భాష అయినటువంటి గోర్, బోలిని అధికార భాషగా గుర్తించి 8 వ షెడ్యూల్డ్ లో చేర్చాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు మోహన్ నాయక్, రాష్ట్ర లంబాడి హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు హరిచంద్ నాయక్, చక్రసింగ్ నాయక్, జైల్ సింగ్ నాయక్ , సుభాష్ నాయక్,శంకర్ నాయక్, శేఖర్ నాయక్, ఉమ్లా నాయక్, రమేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు వాలీబాల్ కిట్టు బహూకరణ

చేగుంట, జనవరి 01 సిరి న్యూస్ : చేగుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు,ప్రముఖ సంఘసంస్కర్త అయిత పరంజ్యోతి పాఠశాల విద్యార్థులకు వాలీబాల్ కిట్టు బహూకరించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు పరంజ్యోతి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రఘుపతి, రాజేశ్వర్,సుధాకర్ రెడ్డి, మనోహర్ రావు, చల్లా లక్ష్మణ్, పీటీ శారద, అయిత కార్తీక్, విద్యార్థులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ అధినేతను కలిసిన యువ నాయకుడు వనరిగారి శ్రీకాంత్



హత్నూర, ఫిబ్రవరి 1 సిరి న్యూస్: బిఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కెసిఆర్ ను శుక్రవారం నర్సాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ యువనాయకుడు వనరి గారి శ్రీకాంత్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీపై ఉన్న అభిమానం మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వం పట్ల ఆకర్షితులై చిన్ననాటి నుండి బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నట్లు వనరి గారి శ్రీకాంత్ తెలిపారు టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి ఎంతో ఆదర్శంగా నిలపడానికి మాజీ సీఎం కేసీఆర్ కృషి చేయడం హర్షనీయమన్నారు మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వం మళ్లీ పూర్వ వైభవం సాధించాలని లక్ష్యంతో పార్టీ పటిష్టతకు తన వంతు కృషి చేయనున్నట్లు తెలిపారు నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటించి టిఆర్ఎస్ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజాధరణ పెంపొందేలా కృషి చేస్తానని తెలిపారు కాగా మాజీ సీఎం కేసీఆర్ పార్టీకి యువ నాయకులు ఎంతో అవసరమని పార్టీ పూర్వ వైభవం సాధించడానికి యువ నాయకులు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు ఈ సందర్భంగా శ్రీకాంత్ నీ ఆయన అభినందించారు.

# చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య



నర్సాపూర్ ఫిబ్రవరి 1 (సిరి న్యూస్): కుటుంబ కలహాలతో నర్సాపూర్ రాయరావు చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన నర్సాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై లింగం తెలిపిన వివరాల ప్రకారం నర్సాపూర్ పట్టణానికి చెందిన నూనె రాకేష్ (26) కూలి పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు. గురువారం రాత్రి 10 గంటల సమయంలో కుటుంబ కలహాల నేపథ్యంలో రాయరావు చెరువులో దూకి ఆత్మహత్యకు ప్రయత్నం చేశాడు. చెరువు దగ్గర ఉన్న తమ్ముడు అన్న రాకేష్ ను గమనించి రక్షించే ప్రయత్నం చేయగా రాకేష్ ఆచూకీ లభించకపోవడంతో రాకేష్ చెరువులో దూకిన విషయం పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు గజ ఈతగాళ్లు, ఫైర్ సిబ్బంది సహాయంతో చెరువులో గాలింపు చర్యలు చేపట్టారు. రెండు రోజులుగా గాలించగా రాకేష్ మృతదేహం శనివారం సాయంత్రం లభ్యం అయింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి ఒక కుమారుడు ,కుమార్తె ఉన్నారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

# వైభవంగా మార్కండేయ మహర్షి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన



నారాయణఖేడ్, ఫిబ్రవరి 1 సిరి న్యూస్: పట్టణంలోని వెంకటాపూర్ చౌరస్తాలో నూతనంగా నిర్మిస్తున్న మహా మార్కండేయ మహర్షి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పద్మశాలి కుల బాంధవులు, పెద్దలు కలిసి ఏకశిలా ధ్వజారోహణ్ని ఆవిష్కరించి ప్రత్యేక పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడు తూ మార్చి నెల మూడు నుండి ఆరో తేదీ వరకు నిర్వహించనున్న విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి నియోజకవర్గ పద్మశాలి కుల బాంధవులు, ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో అనంతం, నర్సింలు, సంగన్న, రాఘవులు, గోస్కి శ్రీనివాస్, శివకుమార్, బాయిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని విస్మరించింది

● కాంగ్రెస్ యువజన నాయకుడు ఎండి అజీజ్



హత్నూర, ఫిబ్రవరి 1 సిరి న్యూస్ : పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం ఆర్థిక బడ్జెట్లో తెలంగాణను విస్మరించిందని కాంగ్రెస్ యువజన నాయకులు ఎండి అజీజ్ అన్నారు. శనివారం హత్నూర మండలం దౌల్తాబాదులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు స్పందించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రానికి ఇండియన్ ఐఐఎం, త్రిబుల్ ఐటీ, నవోదయ, సైనిక్ స్కూల్ ఇవ్వాల్సిందిగా గత ఏళ్లుగా కోరిన ప్రవేశపెట్టిన బడ్జెట్లో మాత్రం వాటి ప్రస్తావన లేదన్నారు. తెలంగాణలో బిజెపి పార్టీ ఎంపీలు ఉన్న రాష్ట్రానికి మాత్రం ప్రయోజనం లేదన్నారు. బీహార్ రాష్ట్రంలో ఎన్నికల ముందు వరాలను ప్రకటించారని ఎన్నికలు వస్తేనే రాష్ట్రాలు గుర్తు వస్తాయా అని ప్రశ్నించారు. ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రి మోడీ పగ్గాలు పట్టిన మధ్యతరగతి ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శలు చేశారు.



## చలో హైదరాబాద్ వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

హత్నూర ఫిబ్రవరి 1 సిరి న్యూస్: ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ అమలుకై వెయ్యి గొంతులు లక్ష డప్పులతో చలో హైదరాబాద్ అని ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి గందగల ప్రసాద్ పిలుపునిచ్చారు. హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామంలో ఎస్సీ వర్గీకరణ అమలుపై లక్ష డబ్బులు వెయ్యి గొంతుల వాల్ పోస్టర్లు ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్‌లో నిర్వహించే మాదిగల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మాదిగలు లక్ష డబ్బులు వెయ్యి గొంతులతో సాంస్కృతిక ప్రదర్శనలతో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మహాప్రదర్శన ర్యాలీ ఎల్బీ స్టేడియం నుండి అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగుతుందన్నారు. ప్రతి మాదిగ బిడ్డ డప్పులతో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా గౌరవ అధ్యక్షులు గంధగల్ల వీరయ్య చిలక్చేడు మండల ఇన్చార్జి ఆశనుల, దుర్గాదాస్, ఎల్లయ్య, నవీన్, కృష్ణ నాగేష్ శంకర్ రవి తదితరులు మాదిగలు పాల్గొన్నారు.



## ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

చేగుంట ఫిబ్రవరి 1 సిరి న్యూస్: మండల కేంద్రమైన చేగుంట లో మార్కండేయ జయంతిని పురస్కరించుకొని మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం పద్మశాలి సంఘం వద్ద పతాకావిష్కరణ చేసి మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సంఘం నుండి బస్టాండ్ వరకు భక్తిశ్రద్ధలతో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు వ్యాకల రవి, ఉపాధ్యక్షులు నాగులు, సంతోష్, సతీష్, భూములు, రాజు, అనిల్ తుమ్మ చంద్రమోళి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## సీఎం కప్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న నవీన్ గుప్తా

శివంపేట్ ఫిబ్రవరి 1 (సిరి న్యూస్ ): నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణంలో జరుగుతున్న జిల్లా స్థాయి సీఎం కప్ క్రికెట్ టోర్నమెంట్ లో ఏడవ రోజు రామచంద్రపూర్ వర్సెస్ సుల్తాన్ లెవెన్ నర్సాపూర్ జట్ల మధ్య జరుగుతున్న క్రికెట్ మ్యాచ్ కు నిర్వాహకుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరై టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించిన శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా. శివంపేట్, నర్సాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రిఫ్రిజిరేటర్, కుట్టుమిషన్ బహూకరణ

శివంపేట్ ఫిబ్రవరి 1( సిరి న్యూస్ ): శివంపేట్ మండలం గూడూరు గ్రామంలో శ్రీ గురు పీఠం ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ జిన్నారం పెద్దగొని శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ 84 లక్షల జీవరాశులలో మానవ జన్మ అత్యున్నతమైన జన్మ, ఈ జన్మను అందరూ దైవ నామస్మరణ చేస్తూ సద్వినియోగం చేసుకోవాలి. శ్రీ గురు పీఠంలో నిర్మిస్తున్న దత్తాత్రేయ సాయిబాబా గుడి పనులు జరుగుతున్నాయి. అతి త్వరలో గుడి విగ్రహ ప్రతిష్టలు కార్యక్రమం ఉంటుంది. శ్రీ గురు పీఠం బాలాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ గురు పీఠం ట్రస్టు ద్వారా నిరుపేదలకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తుంది. ఇందులో భాగంగా శివంపేట్ గ్రామానికి చెందిన వంజరి కొండల్ కు రిఫ్రిజిరేటర్, ముదగళ్ల సబితా రాజుకు కుట్టుమిషన్ బహూకరించారు. ఈ ట్రస్ట్ ద్వారా నిరుపేదలకు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూర్య కుమార్ గౌడ్ రాజేందర్ రెడ్డి లిఖిత అంబిక శ్రీనివాస్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.






## వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం ఎన్నిక

మెదక్ టౌన్ ఫిబ్రవరి 2 (సిరి న్యూస్): తెలంగాణ వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం మెదక్ జిల్లా నూతన కార్యవర్గాన్ని జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు నరేందర్ కార్యదర్శి రాజ్ కుమార్ ఆధ్వర్యం లో శనివారం టీఎన్జీవో భవన్ లో ఎన్నుకోవడం జరిగింది.ఎన్నికలు నిర్వహించి నూతన అధ్యక్షుడిగా ప్రశాంత్, కార్యదర్శిగా రాజశేఖర్ కోశాధికారిగా ప్రవీణ్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ టీజీవో జిల్లా అధ్యక్షులు విట్టల్ పి ఏ పి ఓ ఏ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 7న లక్ష డప్పుల లాంగ్ మార్చ్

మెదక్ టౌన్, ఫిబ్రవరి 2 (సిరి న్యూస్): ఎస్సీ ఏబిసిడిల వ్యతిరేకులపై కక్షసాధింపు చర్యలు రాజకీయపరం గా మాదిగలు ప్రతీకారం తీర్చుకుంటారని శనివారం నాడు ఎమ్మార్పిస్ బాధ్యులు స్థానిక ఐబిలో ప్రమాణం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చిట్ట చివరి మాదిగ ఉపకులాలకు రాజ్యాంగ రిజర్వేషన్ ఫలాలు ప్రతి పేద వాళ్లకు అందాలని ఆకాంక్షిస్తున్నారు.ఎస్సీ రిజర్వేషన్ ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయకుండా మాదిగ, ఇతర ఎస్సీ కులాలకు తీరని ద్రోహం, మోసం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోవడానికి ఫిబ్రవరి 7 న హైదరాబాద్‌లో లక్ష డప్పుల లాంగ్ మార్చ్ జరగబోతున్నదని ఇది ప్రపంచ చరిత్రలో మునుపెన్నడూ జరగని అతి పెద్ద సాంస్కృతిక ఉద్యమం అని, మాదిగలు ఇతర ఎస్సీ కులాలు డప్పులు, ఇతర వాయుద్యాలతో సిద్ధం కావాలని అన్నారు. ప్రతి గ్రామ మండల పల్లె నుండి ప్రతి మాదిగ బిడ్డ దప్పుసుకుని తల్లి రావాలని పిలుపునిచ్చారు.మాసాపేట యాదగిరి చెట్లపల్లి యాదగిరి ఉషన్న గళ్ళ మురళి ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అస్తరు గళ్ళ బాలరాజ్. దండోల సామేలు మహిళా నాయకులు మాధవి, పవన్, గట్టయ్య, యాదగిరి, ప్రతాప్, సాంసంగ్ లు పాల్గొన్నారు.



## బీసీ రాజకీయ యుద్ధభేరిని
# విజయవంతం చేయాలి



శివంపేట్ ఫిబ్రవరి 1( సిరి న్యూస్ ): బీసీ రాష్ట్రనాయకులు సేవ రత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్ మాట్లాడుతూ మనమెంతో మనకంత అనే నినాదంతో గర్జించవలసిన సమయం ఆసన్నమైందని అన్నారు. బీసీ రాజకీయ యుద్ధభేరి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విచ్చేయుచున్నారు అని అన్నారు . వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో హలో బీసీ చలో వరంగల్ ,బిసి రాజకీయ యుద్ధభేరిని జిల్లా బీసీ నాయకులు చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ రాష్ట్ర నాయకులు బండారి గంగాధర్ పిలుపునిచ్చారు.

## బాధిత కుటుంబాలకు
# ఆర్థిక సహాయం



శివంపేట్ ఫిబ్రవరి 1 (సిరి న్యూస్ ): శివంపేట్ మండల కేంద్రంలోని శభాష్ పల్లి గ్రామానికి చెందిన, నాలుగు కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసిన పిఎసిఎస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి గత కొద్ది రోజుల క్రితం ఆరోగ్యంతో మరణించిన మూడు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన ఆపద్బాంధవుడు శివంపేట మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి తన సొంత డబ్బులు, ఒక్కొక్క కుటుంబానికి కుటుంబానికి 5000 రూపాయల చొప్పున 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం మరణించిన కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది, జోడు వెంకటేష్, రంగపల్లి నారాయణ, షేక్ హుస్సేన్ బి, మరియు పక్షవాతం వచ్చిన మస్కూరి సాయిలు కుటుంబానికి2000 రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అయ్యగారి యాదగిరి, జోడు సత్యనారాయణ, అయ్యగారి నర్సింలు, అయ్యగారి ప్రశాంత్, షాదుల్లా, గంట నర్సింలు, గంట షాదుల్, అయ్యగారి ఆంజనేయులు, అయ్యగారి బాలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వేదనతో
# బీపీఎం ఆత్మహత్య



కొల్చారం, ఫిబ్రవరి 1 సిరి న్యూస్ : తీవ్ర అనారోగ్య సమస్యలతో సతమవుతమవుతూ మానసిక వేదనకు గురై బిపిఎం ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం మండల కేంద్రం కొల్చారం లో జరిగింది . ఏఎస్ఐ పారాసింగ్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన లంబాడి రవీందర్ (27 ) కొల్చారం పోస్ట్ ఆఫీస్ లో బిపిఎం గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో రవి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆసుపత్రుల లో రూపాయల లక్షలు ఖర్చు చేసిన ఆరోగ్యం మెరుగు పడలేదు. శుక్రవారం ఉదయం కడుపులో నొప్పి వస్తుందని చెప్పి భరించలేక తన ఇంట్లో పురుగుల మందు తాగిన విషయాన్ని తన భార్య సంకుతో తెలుపగా ఆమె, కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తము 108 వాహనంలో మెదక్ ప్రభుత్వాసుపత్రికి పరిస్థితి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో డాక్టర్ గ సలహా మేరకు మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం ఉదయం అతడు మృతి చెందాడు .మృతునికి రెండు సంవత్సరాల కూతురు ఉంది. మృతుని భార్య సంకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ తారా సింగ్ తెలిపారు .



## పెద్దమ్మ దేవాలయంలో
## ప్రేమ వివాహం
# చేసుకున్న జంట

రామాయంపేట ఫిబ్రవరి 1 (సిరి న్యూస్)

రామాయంపేట పట్టణంలోని పెద్దమ్మ గుడిలో ప్రేమ వివాహం జరిగింది. చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన మామిడాల వినయ్, రామయంపేట పట్టణానికి చెందిన మర్రికింది రేవతి గత రెండు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. అప్పటినుండి వినయ్ నుండి సరైన స్పందన లేకపోవడంతో, శనివారం రేవతి రామయపేట పోలీసులను ఆశ్రయించింది. ఇరు కుటుంబాల సభ్యులను పిలిచి రామయంపేట ఎస్సై బాలరాజు కౌన్సిలింగ్ చేశారు. ఇరు కుటుంబాల ఒప్పందం మేరకు రామయంపేట పట్టణంలోని పెద్దమ్మ దేవాలయం వద్ద శనివారం వివాహం జరిపించారు.

## ప్రభుత్వ పథకాలను
# ప్రతి పేదవాడికి చేరవేస్తా

జిన్నారం, ఫిబ్రవరి 01 (సిరి న్యూస్) : జిన్నారం మండల మధారం గ్రామలోనీ ప్రతి పేదవాడికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందేలా చూస్తానని కాంగ్రెస్ కార్యకర్త మియాపురం సుదర్శన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 26 న మంజూరు చేసిన 216 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ లను ఇంటింటా తిరిగి లబ్ధిదారులకు అందిస్తూ ఇల్లు నిర్మాణం చేసుకొని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వినియోగదారులకు సూచించారు. ఇంకా కొంతమంది నిరుపేదలు ఉన్నారని వారికి కూడా ఇందిర మిల్లు వచ్చేలా చూస్తామని అందుకు దరఖాస్తూ చేసుకోవాలని సూచించామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్, బాలరాజు, బాబురావు, అరుణ్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సంగారెడ్డి, ఫిబ్రవరి 1 ( సిరి న్యూస్ ): సంగారెడ్డి టౌన్ 2 సబ్ స్టేషన్‌లో మరమ్మత్తు , కొత్త ఏబీ స్విచ్లుల బిగింపు కారణంగా ఉదయం 9 గంటల నుండి 12గంటల వరకు సంగారెడ్డి పట్టణంలో టౌన్ 2 పరిధిలోని అన్ని ప్రాంతాలలో విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని సంగారెడ్డి టౌన్ ఆపరేషన్ ఏఏఈ కె.స్వామి ఒక ప్రకటనలో తెలిపారు.



## యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిన్ని కలిసిన
# సాదుల పవన్ కుమార్

సిద్ధిపేట, ఫిబ్రవరి 1 సిరి న్యూస్: తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివను సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లో ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణ, అసెంబ్లీ ప్రెసిడెంట్ వాహబ్, సాదుల.సాయిప్రతాప్, బబ్బు, అజ్మత్ , రషీద్, సందీప్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.